# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



కొడకంచి నాయకులను బీఆర్ఎస్‌లో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, నవంబర్ 1: బీఆర్ఎస్‌లోకి వలసలు భారీగా పెరిగాయని పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జిన్నారం మండలం కొడకంచి గ్రామ ఉప సర్పంచ్ అభిలాష్‌గౌడ్, మాజీ సర్పంచ్ పెంటా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్‌రావు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి ప్రజల ముందుకొచ్చానని తెలిపారు. చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు గెలిపిస్తారన్నారు. పదేండ్ల కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో 9వేల కోట్ల పనులు జరిగాయన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీని అందరూ ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, గ్రామ సర్పంచ్ శివరాజ్, పార్టీ అధ్యక్షుడు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్

## నిత్యం అందుబాటులో ఉంటా..ఆదరించండి

- హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్
- మల్కాపూర్ శివారులో మహిళలతో సమావేశం

కొండాపూర్, నవంబర్ 1: హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ మూడోసారి బాధ్యతలు స్వీకరిస్తారని, ఈ ఎన్నికల్లో మీ బిడ్డనై వస్తున్న ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. బుధవారం కొండాపూర్ మండలపరిధిలోని మల్కాపూర్ శివారులో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులు, మహిళల సంక్షేమం కోసంప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇప్పటివరకు సంగారెడ్డి నియోజకవర్గానికి కోట్ల రూపాయలను అందించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లకు చింతా ప్రభాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్యే జగ్గారెడ్డికి ఎందుకు ఓటేయాలి

ఎమ్మెల్యే జగ్గారెడ్డికి సంగారెడ్డి ప్రజలు ఎందుకు ఓటేయ్యాలని టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. అందుబాటులో ఉండని వ్యక్తికి ఓటేసిన ప్రయోజనం ఉండనప్పుడు ఇంకెందుకు ఓటేయాలని ప్రజలకు కోరారు. సీఎం కేసీఆర్ బలపర్చిన చింతా ప్రభాకర్‌కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో చింతా ప్రభాకర్ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజల మనిషి అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, డీసీసీబీ ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్నం మాణిక్యం, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్ముద్దీన్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ చైర్మన్ పవన్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, మల్లాగౌడ్, నగేశ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు జగదీశ్వర్, రాజాగౌడ్, ఇంద్రారెడ్డి, సత్యానందం పాల్గొన్నారు.

# సంక్షేమ బీఆర్ఎస్‌ను ఆదరించండి

- స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును మరోసారి ఆశీర్వదించండి
- రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీరు
- అర్జున్‌నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం



జహీరాబాద్ మండలం అర్జున్‌నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్

జహీరాబాద్, నవంబర్ 1: బీఆర్ఎస్ పార్టీ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, మరోసారి ఆఆదరించాలని రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్ తెలిపారు. బుధవారం జహీరాబాద్ మండలంలోని అర్జున్‌నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసంచేసేందుకు సాధ్యంకాని హామీలు ఇస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కల్పిస్తుందన్నారు. ప్రతి ఇంటికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం, రైతు బంధు రూ.16 వేలకు పెంచడం, కేసీఆర్ ఆరోగ్య రక్ష కోసం రూ.15 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ఆసరా పింఛన్లు రూ.5016 ఇస్తామన్నారు. గ్యాస్ సిలిండరు రూ.400 ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. అన్నపూర్ణ పథకం కింద అందరికీ సన్నబియ్యం సరఫరా, అగ్రవర్ణ పేదలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తుందన్నారు. సౌభాగ్యలక్ష్మిలో అర్హులైన పేద కుటుంబాల మహిళలకు రూ. 3వేలు చెల్లిస్తామన్నారు. మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మిస్తామని చెప్పారు. అర్జున్ నాయక్ తండాకు చెందిన దశరథ్, రవితోపాటు పలువురు పార్టీలో చేరిన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు హీరు రాథోడ్, గ్రామ నాయకులు గులాబ్ సింగ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

వట్‌పల్లి, నవంబర్1 : సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని పోతులబొగుడలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం వట్‌పల్లి మండలంలోని మెడుకుంద్య, జోగిపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమా పథకాలకు ఆకర్షితులై అనేకమంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ

- 66 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- ఈనెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ
- నారాయణఖేడ్ రిటర్నింగ్ అధికారి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశం

నారాయణఖేడ్, నవంబర్ 1 : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నామని నారాయణఖేడ్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకటేశం తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ నామినేషన్లను సంబంధించిన పత్రాలు, అఫిడవిట్లను జతపర్చి సమర్పించాలన్నారు. అదే విధంగా అభ్యర్థులు నామినేషన్ల సమర్పణ కోసం ఎన్‌కోర్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని, నమోదు చేసిన సమయానికి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పత్రాలను సమర్పించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. వాహనాల అనుమతి కోసం సువిధ యాప్‌ను, ఏవైనా అవాంఛనీయ ఘటనలకు సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తేచ్చామన్నారు. ఇప్పటివరకు ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో 2,29,309 మంది ఓటర్ల పేర్లను ఓటరు జాబితాలో చేర్చామని, ఈనెల 10వ తేదీ వరకు తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా 66 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, వీటితో పాటు మరో 155 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ సదుపాయం కల్పించడమే కాకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీని అందుబాటులో ఉంచుతామన్నారు. నియోజకవర్గంలో ఎనిమిది ఆదర్శ పోలింగ్ కేంద్రాలను, ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలను, ఒక యూత్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు రూ.52 లక్షల నగదును సీజ్ చేసినట్లు ఆర్డీవో వెంకటేశం చెప్పారు. సమావేశంలో స్థానిక తహసీల్దార్ దేవదాస్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657